


**అన్ని వర్గాలు ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చెందాలన్నదే నా ధ్యేయం...**
**తణుకు నియోజకవర్గ అభివృద్ధే నా లక్ష్యం, ప్రజల సంక్షేమమే నా ధ్యేయం...ఇదే**

# నా భరోసా



# తణుకు అసెంబ్లీ నియోజకవర్గ ప్రజలారా..!

దాదాపు దశాబ్దన్నర కాలంగా ప్రత్యక్ష రాజకీయాల్లో ఉంటున్నాను. మీ అందరి ఆశీర్వాదంతో 2014 ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిచాను. 1400 కోట్లకు పైగా నిధులు తెచ్చి తణుకు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధితో పాటు, సంక్షేమాన్ని పెద్ద ఎత్తున చేశాను. ఎమ్మెల్యేగా నియోజకవర్గంలో విద్య, వైద్యం, వ్యవసాయం, ఉపాధి రంగాల్లో మార్పునకు పెద్దపీట వేసాను. 2019 ఎన్నికల్లో స్వల్ప తేడాతో ఓడినా ప్రతిపక్ష నేతగా నియోజకవర్గాన్ని అంటిపెట్టుకునే ఉంటూ వైసీపీ అరాచక పాలనపై పోరాడుతూనే ఉన్నాను. ప్రజా గొంతుకనయి సమస్యలపై గళం విప్పుతూనే ఉన్నాను. తణుకు నియోజకవర్గ ప్రజల మేలు కోసం, ఈ ప్రాంత అభివృద్ధి కోసం అలుపెరుగని పోరాటం చేస్తోన్న నేను ఈ ఎన్నికల్లో టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థిగా మళ్లీ మీ ముందుకు వస్తున్నాను. నేను చేసిన ఉద్యమాల్లో, నా రాజకీయ పోరాటంలో నాకు మద్దతుగా ఉంటూ వచ్చిన మీరు ఈ ఎన్నికల్లో కూడా నాకు మద్దతివ్వండి. నన్ను ఎమ్మెల్యేగా గెలిపించండి. రాబోయే రోజుల్లో అసలైన అభివృద్ధి సిసలైన సంక్షేమాన్ని మన తణుకు ప్రజలకు అందించాలన్న ఏకైక ధృడ సంకల్పంతో నా ప్రజా మానిఫెస్టో మీ ముందు ఉంచుతున్నాను.

## తణుకు మాస్టర్ ప్లాన్

### • రోడ్ల విస్తరణ

- టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే నియోజకవర్గంలోని రోడ్లపై ప్రత్యేక దృష్టి సారిస్తాం. కొత్త రోడ్లు నిర్మించడంతో పాటు మరమ్మతులు అవసరం ఉన్న రోడ్లకు మరమ్మతులు చేస్తాం. గ్రామీణ రోడ్లతో పాటు మండల ప్రధాన రోడ్లు, జిల్లా ప్రధాన రోడ్లు మరింత అభివృద్ధి చేసి ప్రజలకి సౌకర్యవంతమైన ప్రయాణం చేరువ చేస్తా. తణుకు పట్టణంలో మాస్టర్ ప్లాన్ అమలు చేసి ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా అవసరమున్న చోట్ల రోడ్డు విస్తరణ చేస్తా. కొత్త రోడ్లు నిర్మించి పట్టణ పరిధి పెంచడానికి కృషి చేస్తా.

### • డ్రైనేజీ వ్యవస్థ

- నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు సరియైన డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణం చేసి, సక్రమమైన నిర్వహణ చేసే విధంగా చర్యలు తీసుకుంటా. ప్రధాన కాలువల్లో చెత్త పేరుకు పోకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటా. అవసరమైన చోట అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణానికి పెద్దపేట వేస్తా.

### • ప్రతి గ్రామంలో క్రీడా సౌకర్యాలు

- నియోజకవర్గంలోని ప్రతీ గ్రామంలో యువతకు సకల సదుపాయాలతో కూడిన క్రీడా ప్రాంగణాన్ని నిర్మిస్తా. యువతను క్రీడల వైపు ప్రోత్సాహించి దేశవాళీ టోర్నీలకు సంసిద్ధం చేస్తా.

### • పారిశుధ్యం

- చెత్త పన్ను రద్దు చేస్తా. అస్తవ్యస్థంగా ఉన్న పారిశుద్ధ్య వ్యవస్థను సరి చేస్తా. ప్రతీ వీధిలో స్పెషల్ డ్రైవ్ పెట్టి ప్రతి వారం మురుగు కాల్వలు శుభ్రం చేసేలా చర్యలు తీసుకుంటా. ప్రతీ గ్రామంలో, వీధిలో డంపింగ్ యార్డ్లు ఏర్పాటు చేసి చెత్తను ఎప్పటికప్పుడు తీసేయించి , దోమల్ని నివారించి ప్రజా ఆరోగ్యానికి భరోసానిస్తా.

### • అర్హులందరికీ సొంత ఇంటి నిర్మాణం

- తణుకు పట్టణంలో TIDCO ఇళ్ల నిర్మాణం పూర్తి చేసి ప్రజలకు పంపిణీ చేస్తా. నియోజకవర్గంలో ఇళ్లు లేని నిరుపేదలకు ప్రభుత్వం ద్వారా పక్కా ఇళ్లు మంజూరు చేయిస్తాను. అర్హుల కుటుంబాల వివరాలు సేకరించి అధికారంలోకి రాగానే వెంటనే పక్కా ఇళ్ల నిర్మాణానికి పూనుకుంటా.

### • ఎడ్యుకేషనల్, ఐటీ, మెడికల్ హబ్ ల ఏర్పాటు

- నియోజకవర్గంలో ఎడ్యుకేషనల్, ఐటి, మెడికల్ హబ్ ల స్థాపనకు కృషి చేస్తాను. అలాగే తణుకు నియోజకవర్గంలో ఆటోనగర్ నిర్మించడంతో పాటు ఇండస్ట్రియల్ పార్కుగా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి స్థానిక యువత ఇక్కడే ఉపాధి పొందేలా చర్యలు తీసుకుంటాను.

### • ప్రతీ గ్రామంలో కమ్యూనిటీ హాల్ నిర్మాణం

- నియోజకవర్గంలో కొత్త కమ్యూనిటి హాళ్లు నిర్మించడంతో పాటు అవసరమైన చోట్ల ఉన్నవాటిని విస్తరణ చేయిస్తాను. సమావేశాలు, శుభకార్యాలు చేసుకునేలా ఆ కమ్యూనిటీ హాల్స్‌ను అందుబాటులోకి తీసుకు వస్తాను.

## జిల్లా ఆసుపత్రి ఆధునీకరణ

- గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో మంజూరు అయిన జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి మౌళిక సదుపాయాలు కల్పించడంతో పాటు అన్ని విభాగాల్లో వైద్యులను నియమించి ప్రజలకు అందుబాటులోకి తెస్తా. అవసరమైన ప్రతీ చోట PHC నిర్మాణం చేయించి వైద్యం అందరికీ అందుబాటులోనికి తీసుకొస్తాను.

## యువతకు ఉపాధి

- తణుకు నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతకై ప్రత్యేక వ్యవస్థను రూపొందిస్తాను. ప్రభుత్వ నోటిఫికేషన్లతో పాటు ప్రైవేట్ ఉద్యోగాలకు జాబ్ మేళాలు నిర్వహించి ఉద్యోగాలు కల్పిస్తా. యువతకు నైపుణ్య శిక్షణ కేంద్రం ఏర్పాటు చేసి మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా స్కిల్ డెవలప్ మెంట్ ట్రైనింగ్ ఇప్పిస్తాను.

## గ్రామ దర్శిని

- గ్రామాన్ని / వార్డుని క్రమం తప్పకుండా క్షేత్ర స్థాయిలో పరిశీలించి అక్కడ ఉన్నటువంటి ప్రజా సమస్యలకు పరిష్కార మార్గం చూపిస్తాను. గ్రామాల్లో పారిశుధ్యాన్ని పెంపొందించి, హరిత గ్రామాల నిర్మాణం చేస్తా.

## మహిళా సాధికారత

- తణుకు నియోజకవర్గంలోని మహిళలకు పెద్దన్నవుతా. మహిళల భద్రత కోసం ప్రత్యేక దృష్టి సారిస్తా. మహిళ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటు చేసి అన్ని కులాలు, మతాల్లోని మహిళలకు విద్యార్హతను బట్టి స్కిల్ ట్రైనింగ్ ఉచితంగా అందించి ఉద్యోగం, వ్యాపారం వైపు మహిళలను నడిపిస్తా. డ్వాక్రా సంఘాల ద్వారా వచ్చిన ఉత్పత్తులకు మార్కెటింగ్ వ్యవస్థను ఏర్పాటు చేస్తాను.

## ఇంటి వద్దకే పెన్షన్, రేషన్

- ప్రతి ఇంటికి పెన్షన్ మరియు రేషన్ సరుకులు సక్రమంగా అందించడంతో పాటు, ప్రతి నెల క్రమం తప్పకుండా అందేలా చర్యలు చేపడుతాను.

## చిరు వ్యాపారులకు, కార్మికులకు అండ

- నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న వీధి, చిరు వ్యాపారులకు ఎలాంటి అడ్డంకులు లేకుండా వ్యాపారం చేసుకునే శాంతియుత వాతావరణం కల్పిస్తా. వీధి, తోపుడు బండి వ్యాపారులను గుర్తించి, వారికి గుర్తింపు కార్డులు ఇచ్చి వారిపై జరుగుతున్న దాడులు, అధికార ఒత్తిళ్లు అరికడతాను. అలాగే వారికి మరింత జీవనోపాధి కలిగే విధంగా కృషి చేస్తాను. కార్మికులకు అన్ని రకాలుగా అండగా ఉండి, నిరంతరం రక్షణగా ఉంటాను. వారి కోసం ప్రత్యేకంగా ESI హాస్పిటల్ మంజూరు చేయించడానికి కృషి చేస్తాను.

## రైతన్నకు తోడు

- నియోజకవర్గ వ్యాప్తంగా రైతన్నలకు ప్రణాళికాబద్ధంగా సమయానికి సాగునీరు అందించి, పంటలను ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు ఆదుకునే వ్యవస్థను ఏర్పాటు చేయడానికి కృషి చేస్తా. పండించిన పంటను కనీస మద్దతు ధరకు అమ్ముకునే విధంగా IKP కేంద్రాలను పునఃప్రారంభిస్తా. శివారు గ్రామాలకు పూర్తి స్థాయి లో సాగునీరు అందించడానికి లిఫ్ట్ ఇరిగేషన్ లు, కాలువలు నిర్మాణం చేస్తాం. అన్నదాతల ఆదాయం రెట్టింపు చేయడానికి, వారికి ఆర్థిక మద్దుతు అందించేందుకు ఫార్మర్స్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్స్ ప్రారంభిస్తా. దీని ద్వారా విత్తనాలు, మందులు, ఎరువులు, టార్పలిన్లు, యాంత్రీకరణ పనిముట్లను సబ్సిడీ ధరల్లో రైతులకు అందించడానికి కృషి చేస్తా. ఆక్వా రైతుల ప్రయోజనాలను కాపాడే విధంగా ఆక్వా జోన్ ఏర్పాటుకు కృషి చేస్తా.

## అరాచకాలకు అడ్డుకట్ట

- అవినీతి అక్రమాలతో సామాన్య ప్రజలపై చేసిన ఒత్తిడులకు అడ్డుకట్ట వేసి మంచి సుపరిపాలన అందించే విధంగా చర్యలు తీసుకుంటా. యువతను పెడదోవ పట్టిస్తున్న గంజాయి లాంటి మాదక ద్రవ్యాలను తణుకు నుంచి తరిమికొట్టి అసాంఘిక కార్యకలాపాలను పూర్తిగా అణచివేస్తా. మహిళలపై దాడులు, దొంగతనాలు అరికట్టే విధంగా ప్రతీ వీధిలో సీసీ కెమెరాలు అమర్చి 24*7 పర్యవేక్షిస్తా. తణుకుకి మారు పేరైన ప్రశాంత వాతావరణాన్ని ప్రజలకు చేరువ చేస్తా.



విద్యార్థి దశ నుండి పోరాటాలు చేస్తూ, నమ్మిన సిద్ధాంతం కోసం అనునిత్యం పాటుపడుతూ,
నరేంద్ర మోడీ గారి ఆశయ సాధనకై కృషి చేస్తున్న
భూపతిరాజు శ్రీనివాసవర్మ
నరసాపురం పార్లమెంట్ ఉమ్మడి అభ్యర్థి గారి
కమలం గుర్తుకు మన ఓటు
తణుకు నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా,
తణుకు నియోజకవర్గ ప్రజల సంక్షేమమే ధ్యేయంగా,
నేను రూపొందించిన మ్యానిఫెస్టో ఇది
నా ప్రజల కోసం నేనిస్తున్న హామీ ఇది
సైకిల్ గుర్తుపై ఓటెయ్యండి
నన్ను ఎమ్మెల్యేగా గెలిపించండి
మహాశక్తి
యువగళం
పూర్ టు రిచ్
బీసీలకు రక్షణ చట్టం
ఇంటింటికీ నీరు
అన్నదాత
సైకిల్ గుర్తుకే మన ఓటు
పోలింగ్ తేది: 13 మే 2024
ఆరిమిల్లి రాధాకృష్ణ
తణుకు నియోజకవర్గ టీడీపి - జనసేన - బీజేపీ కూటమి అభ్యర్థి
ప్రతులు: 1000 ప్రచురణ కర్త: బాలాజీ సుబ్రమణ్యం యరమతి ముద్రణ: అప్సర ప్రింటింగ్ వర్క్స్, హైదరాబాద్. 89190 12900